రామలింగేశ్వరుని ఆలయానికి నూతన శోభ

- ఆలయంలో తుది దశకు చేరుకున్న అభివృద్ధి పనులు
- రూ.5 కోట్లతో కొండపై నూతన దేవాలయం
- రూ.25 కోట్ల ఖర్చుతో గాలి గోపురం నిర్మాణం
- ఇప్పటికే పూర్తయిన ఘాట్‌రోడ్డు పనులు


కొండపై నిర్మితమవుతున్న నూతన ఆలయం


ఆలయ నిర్మాణ పనుల్లో నిమగ్నమైన శిల్పులు

వినుకొండ(నూజెండ్ల): వినుకొండ కొండపై వెలసిన రామలింగేశ్వర స్వామి దేవాలయం ఇకపై కనుమరుగు కానుంది. శ్రీరాముడు స్వయంగా ప్రతిష్ఠించిన శివలింగంగా ప్రసిద్ధి గాంచిన రామ లింగేశ్వర ఆలయంలో నూతన దేవాలయం నిర్మాణంలో భాగంగా పాత దేవాలయాన్ని జీర్ణోద్ధరణ గావించి నూతన దేవాలయం నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు పర్యవేక్షణలో దేవాలయానికి వెళ్లేందుకు ఘాట్ రోడ్డు నిర్మాణం పూర్తి చేశారు. అదే విధంగా గిరి ప్రదక్షిణం రోడ్డుతో పాటు కొండపైన దేవాలయం, గాలి గోపురం నిర్మాణాలకు రూ.25 కోట్లు వెచ్చించనున్నారు. ఇటీవల దేవాలయం నూతన కమిటీ ఏర్పాటు చేసి భక్తుల నుంచి విరాళాలను సేకరిస్తున్నారు. దేవాలయ మండపం నిర్మాణానికి రూ.5 కోట్లు ఖర్చు కానుండగా, గాలి గోపురం నిర్మాణం ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు సొంత నిధులతో నిర్మిస్తున్నారు. దేశంలోనే ప్రఖ్యాత దేవాలయాల సరసన నిలబెట్టేందుకు ఆగమశాస్త్ర పండితుల సూచనలతో పాటు ప్రముఖ వేద పండితుల సూచనలు, సలహాల మేరకు దేవాలయ నిర్మాణాలు చేపట్టారు.

శరవేగంగా దేవాలయ నిర్మాణ పనులు

నూతన దేవాలయ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఆరు నెలల్లోనే నిర్మాణం పూర్తి చేసేందుకు యుద్ధ ప్రాతిపదికన పనులు ప్రారంభించారు. తమిళనాడు, మధుర నుంచి వచ్చిన ప్రత్యేక శిల్పుల ఆధ్వర్యంలో దేవాలయ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. వందల టన్నుల గ్రానైట్ రాయితో దేవాలయం ప్లాట్‌ఫాం పనులు పూర్తి చేశారు. అనంతరం దేవాలయం గోడలు, గర్భగుడి పనులు శరవేగంగా జరుగుతున్నాయి.

ప్రముఖ దేవాలయాల సరసన చేరిక

వందల ఏళ్ల చరిత్ర కలిగిన రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని దేశంలోనే ప్రముఖ దేవాలయాల సరసన చేర్చటంతో పాటు వినుకొండ ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు కోట్లాది రూపాయల నిధులతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. ఇప్పటికే కొండపైకి రూ.18 కోట్ల నిధులతో ఘాట్‌రోడ్డు నిర్మాణ పనులు పూర్తయ్యాయి. కొండ చుట్టూ 3 కిలోమీటర్లకు పైగా గిరి ప్రదక్షిణ రోడ్డుతో పాటు చిన్న కొండపై కాటేజీల నిర్మాణం చేయనున్నారు. కొండపైన నిత్య అన్నదానం సత్రాలు, ధ్యాన మందిరాలతో పాటు గరుడ పక్షి బొమ్మను ఏర్పాటు చేస్తున్నారు. అఖండ జ్యోతిని ఏర్పాటు చేశారు. రానున్న రోజుల్లో కొండపైకి రోప్‌వే కూడా ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. శ్రీశైలానికి ముఖద్వారంగా ఉన్న వినుకొండను ప్రముఖ దేవాలయాల సరసన నిలిపేందుకు ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు చేస్తున్న కృషిని పలువురు అభినందిస్తున్నారు.

ఆలయానికి కమిటీ ఏర్పాటు

ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు చొరవతో దేవాదాయ శాఖ గుర్తింపు పొందిన ఆలయ కమిటీని ఏర్పాటు చేశారు. కమిటీ సభ్యులు నిత్యం దేవాలయ పనుల్లో నిమగ్నమయ్యారు. కమిటీ గౌరవాధ్యక్షులు పెండేల వెంకటపుల్లారావు, అధ్యక్షుడు పులిపాటి రామారావు, కార్యదర్శి జాజుల మాల్యాద్రి, ట్రెజరర్ రెడ్డి నగేష్‌బాబు, వైస్ ప్రెసిడెంట్ గంధం బాలిరెడ్డి, జాగర్లమూడి సుబ్బారావు, కందకట్ల అనంత కోటేశ్వరరావు, ములకా రామతులసిరెడ్డి, గజవల్లి నాగపవన్‌కుమార్, తేలికపల్లి బాబు, గోవిందునాయక్ కమిటీ సభ్యులుగా వ్యవహరిస్తున్నారు.

కోట్లల్లో విరాళాలు

రామలింగేశ్వరస్వామి దేవాలయానికి దేవాదాయ శాఖ నిధులతో పాటు భక్తుల నుంచి కోట్లాది రూపాయల నిధులు సమకూరుతున్నాయి. స్థానికంగా ఉన్న భక్తులతో పాటు పలు ప్రాంతాలకు చెందిన భక్తులు ఇప్పటికే రూ.6 కోట్లకు పైగా విరాళాలు ఇచ్చారు. త్వరలోనే దేవాలయానికి అవసరమైన నిధులను సమకూర్చి రానున్న శివరాత్రి పర్వదినానికి దేవాలయ నిర్మాణాన్ని పూర్తి చేయడమే లక్ష్యంగా కమిటీ సభ్యులు పనిచేస్తున్నారు.

అద్భుతంగా తీర్చిదిద్దుతున్నారు



ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు 65 ఏళ్ల వయసులో కూడా అలుపెరగని శ్రామికుడిలా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంలో గత పాలకుల కంటే ముందంజలో ఉన్నారు. ఎన్నో ఏళ్ల తరబడి పట్టణంలో ప్రధాన సమస్య అయిన తాగునీటి సమస్యను పరిష్కరించారు. అదేవిధంగా శ్రీ రామలింగేశ్వరస్వామి దేవాలయాన్ని నూతనంగా తీర్చిదిద్దడానికి అహర్నిశలు కృషి చేశారు. రూ.10 కోట్ల ఖర్చుతో నూతన దేవాలయ నిర్మాణం చేపట్టారు. రామలింగేశ్వరస్వామి ఆలయాన్ని అద్భుతంగా తీర్చిదిద్దుతున్నారు.

ఎంఎల్‌ఎస్ మూర్తి, వినుకొండ

పల్నాడు జిల్లాకే తలమానికం కానుంది



పల్నాడు జిల్లాలో కోటప్పకొండ దేవాలయాన్ని తలదన్నే విధంగా వినుకొండ పట్టణంలో వెలసిన శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని నూతనంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు కంకణం కట్టుకున్నారు. దేవాలయం చుట్టూ గిరి ప్రదక్షిణ పనులు పూర్తి కావచ్చాయి. భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటుతో పాటు చిన్న కొండపై పార్కు ఏర్పాటు, మౌలిక వసతుల ఏర్పాటుకు సన్నాహాలు చేశారు. మరోసారి బొల్లా బ్రహ్మనాయుడును గెలిపిస్తే ఆలయాన్ని పూర్తి స్థాయిలో తీర్చిదిద్దే అవకాశం ఉంది. ఆలయ నిర్మాణ పనులు పూర్తయితే పల్నాడు జిల్లాకే తలమానింగా అవతరించనుంది.

తుమ్మా వెంకటరెడ్డి, వినుకొండ

క్లుప్తంగా

నేటి నుంచి వీర బ్రహ్మేంద్ర స్వామి వేడుకలు

వినుకొండ(నూజెండ్ల): నూజెండ్ల మండలంలోని వి.అప్పాపురం గ్రామంలో గల శ్రీ గోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ప్రతిష్ఠ మహోత్సవ వేడుకలు ఈ నెల 18 నుంచి 20 వరకు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ నెల 18న సుప్రభాతం, యాగశాల ప్రవేశం, గణపతి పూజ, అఖండ ప్రతిష్ఠ తదితర పూజా కార్యక్రమాలు, 19న పంచామృత అభిషేకం, హోమాలు, మంత్రపుష్పం, 20న కలశ తీర్థం, మూలమంత్ర, మండలార్చనలు తదితర పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

సత్యసాయి సేవా ట్రస్టు సేవలు అభినందనీయం



నరసరావుపేట రూరల్: సత్యసాయి సేవా ట్రస్టు ద్వారా చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. హైదరాబాద్‌కు చెందిన సత్యసాయి సేవా ట్రస్టు పర్యవేక్షణలో ఏషియన్ వాస్కులర్ హస్పిటల్ ఆధ్వర్యంలో అరండల్‌పేటలో ఉచిత రక్తనాళాల వైద్య శిబిరం ఆదివారం ఏర్పాటు చేశారు. శిబిరాన్ని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి ప్రారంభించి మాట్లాడారు. రోజు వారి పనులు చేసుకునే వారు, నిలబడి ఎక్కువ సమయం పనిచేసే వారికి రక్తనాళాల సమస్యలు వస్తుంటాయని పేర్కొన్నారు. సత్యసాయి సేవా ట్రస్ట్ నిర్వహిస్తున్న వైద్య శిబిరం ద్వారా ఎంతో మందికి మేలు జరుగుతుందన్నారు. వైద్య శిబిరంలో పరీక్షలు నిర్వహించి పిదప లోపాలు ఉన్న వారికి ఉచితంగా హైదరాబాద్‌లో చికిత్స అందిస్తారని తెలిపారు. ఎంతో ఖర్చుతో కూడుకున్న ఈ వైద్యాన్ని ఉచితంగా అందిస్తున్న సత్యసాయి సేవా ట్రస్ట్ సభ్యులను అభినందించారు. వైద్య శిబిరంలో పాల్గొన్న హైదరాబాద్‌కు చెందిన వైద్యులు డాక్టర్ ప్రమోద్, డాక్టర్ వికాస్‌లను ఆయన సత్కరించారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు డాక్టర్ పోపూరి గోపాలకృష్ణమూర్తి, రామకృష్ణారెడ్డి, నిడమానూరి సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సూత్రాలు తప్పక పాటించాలి

శావల్యాపురం: నేటి నుంచి ప్రారంభం కానున్న పదో తరగతి పరీక్షల నేపథ్యంలో విద్యార్థులు ఆరోగ్య సూత్రాలు తప్పనిసరిగా పాటించాలని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి మాణ్యం రాధాకృష్ణన్ సూచించారు. ఆదివారం స్థానిక ఆరోగ్య కేంద్రంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు ఏకాగ్రతగా ఉండాలంటే ప్రతిరోజూ 3 లీటర్ల నీరు తీసుకుంటూ కనీసం 30 నిమిషాలు వ్యాయామం చేయాలన్నారు. శీతల పానీయాల జోలికి వెళ్లరాదన్నారు. ఆకు కూరలు, సులువుగా జీర్ణమయ్యే ఆహారాన్ని తీసుకోవటం ఉత్తమమని అన్నారు. ఫాస్ట్‌ఫుడ్ ఆహారానికి దూరంగా ఉండాలన్నారు. నీరసంగా అనిపించినప్పుడు కొబ్బరి నీరు, మజ్జిగ తాగాలని సూచించారు. నిద్రను నిర్లక్ష్యం చేయటం వలన అనారోగ్య సమస్యలు వస్తాయన్నారు. రోజుకు 6 నుంచి 7 గంటల వరకు నిద్ర ఉండేలా చూసుకోవాలన్నారు.

తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు

నగర పంచాయతీ చైర్మన్ పోలు పవన్మయి

గురజాల : తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టినట్లు నగర పంచాయతీ చైర్మన్ పోలు పవన్మయి అన్నారు. ఆమె ఆదివారం మాట్లాడుతూ నగర పంచాయతీ పరిధిలోని నీటి ఎద్దడి ప్రాంతాలను గుర్తించడం జరిగిందని, ఆ ప్రాంతాలకు నిత్యం ఉదయం, సాయంత్రం ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయడం జరుగుతుందన్నారు. నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా నీరు రాకపోతే సత్వరమే మా దృష్టికి తీసుకురావాలన్నారు. సుమారు 10కి పైగా ట్యాంకర్ల ద్వారా ఉదయం, సాయంత్రం నీటిని సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకురావాలన్నారు. భూగర్భజలాలు అడుగంటడంతో ఈ సమస్య వాటిల్లిందన్నారు.

ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే చర్యలు


ఆర్డీవో రమణాకాంత్ రెడ్డి

గురజాల : ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని గురజాల రెవెన్యూ డివిజన్ అధికారి రమణాకాంత్ రెడ్డి ఆదివారం తెలిపారు. ఆయన తన కార్యాలయంలో మాట్లాడుతూ ఏప్రియల్ 15వ తేదీ వరకు ఓటు హక్కు కొరకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందన్నారు. ఓటర్లకు సంబంధించిన సమస్యలు ఉంటే ఆర్డీవో కార్యాలయంలో హెల్ప్‌డెస్క్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని సమస్యను హెల్ప్‌డెస్క్ దృష్టికి తీసుకురావాలన్నారు. ఎన్నికల నిబంధనల ప్రకారం ఎవరూ అక్రమంగా మద్యం రవాణా, అధికంగా డబ్బులు తీసుకువెళ్లరాదన్నారు. అలా తీసుకువెళ్తున్నట్లు గుర్తిస్తే వాటిని సీజ్ చేస్తామన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు.

ఆర్య వైశ్యుల అభ్యున్నతికి కృషి

- ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి
- సంక్షేమ పథకాల అమలుతో రూ.2,068 కోట్ల మేర లబ్ధి
- రెండు లక్షల కుటుంబాలకు ప్రభుత్వం అండ
- పట్టణ ఆర్య వైశ్య సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవానికి ఎమ్మెల్యే మద్దాలితో హాజరు


ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్న ఎమెల్యేలు డాక్టర్ గోపిరెడ్డి, మద్దాళి గిరిధరరావు

నరసరావుపేట రూరల్: రాష్ట్రంలోని ఆర్య వైశ్య కుటుంబాలకు వివిధ సంక్షేమ పథకాల ద్వారా రూ.2,068 కోట్ల లబ్ధి చేకూర్చినట్లు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. పట్టణ ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవాన్ని వెంకటేశ్వర కల్యాణ మండపంలో ఆదివారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి, అతిథులుగా గుంటూరు వెస్ట్ ఎమ్మెల్యే మద్దాళి గిరిధరరావు, ఏపీ ఎన్విరాన్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గుబ్బా చంద్రశేఖర్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందజేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఏడాదికి రూ.280 కోట్లు చొప్పున రాష్ట్రంలోని 87,989 మంది ఆర్యవైశ్యులకు వైఎస్సార్ పెన్షన్ కానుకను అందజేసినట్లు చెప్పారు. అమ్మ ఒడి పథకం ద్వారా 33,280 ఆర్యవైశ్య కుటుంబాలకు లబ్ధి జరిగిందన్నారు. వైఎస్సార్ ఆసరా పథకంలో భాగంగా 66 వేల కుటుంబాలు రుణమాఫీ పొందాయని వివరించారు. విద్యా దీవెన, వసతి దీవెన పథకాల ద్వారా 17,761 మంది విద్యార్థులకు మేలు జరిగినట్లు తెలిపారు. ఈబీసీ నేస్తం ద్వారా 60,931 మంది మహిళలు లబ్ధి పొందారన్నారు. వివిధ పథకాల ద్వారా మొత్తం 2.85 లక్షల ఆర్యవైశ్య కుటుంబాలు ప్రయోజనం పొందాయని తెలిపారు. వలంటీర్, సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేయడం ద్వారా ప్రభుత్వ సేవలు ఇంటి వద్దకే తీసుకువచ్చారని అన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా సీఎం జగన్ పాలన సాగిందన్నారు. సముద్ర తీరం వెంట నాలుగు పోర్టుల నిర్మాణం శరవేగంగా జరుగుతుందని తెలిపారు. పది ఫిషింగ్ హార్బర్లు, 17 నూతన మెడికల్ కాలేజీల నిర్మాణం తుదిదశకు చేరుకున్నాయని వివరించారు. అనంతరం పేద ఆర్యవైశ్యులకు నిత్యావసర సరుకుల పంపిణీ చేపట్టారు. ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ అధ్యక్షుడుగా చిన్ని వెంకట శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా అన్నా చంద్రమోహన్, కోశాధికారిగా బత్తుల విష్ణువర్ధన్‌రావు, కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో పొడా చైర్మన్ మిట్టపల్లి రమేష్, ఎస్‌ఈసీ కళాశాల చైర్మన్ మిట్టపల్లి వెంకట కోటేశ్వరరావు, వైఎస్సార్ సీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి నిడమానూరి సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆలయ స్వర్ణోత్సవ వేడుకలు

బొల్లాపల్లి : మండలంలోని బండ్లమోటు గ్రామంలోని శ్రీ సీతారామస్వామి ఆలయ స్వర్ణోత్సవ వేడుకలు వైభవోపేతంగా నిర్వహించారు. ఈ వేడుకలను పురస్కరించుకొని స్వామివారి కళ్యాణోత్సవం నిర్వహించారు. కుంభాభిషేకం, పూర్ణప్రతిష్ఠ కార్యక్రమాలను నేత్రానందంగా జరిపారు. వైఎస్సార్ సీపీ నాయకులు బొల్లా గిరిబాబు, వైస్ ఎంపీపీ బడిపాటి మరియమ్మలు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. బండ్లమోటు మైనింగ్ సమయంలో స్వామి వారికి ప్రతి ఏటా



ఉత్సవాలు జరిగేవని వారు గుర్తు చేశారు. మైనింగ్ తిరిగి పునఃప్రారంభమై ఈ ప్రాంత వాసులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు బత్తి గురవయ్య, ఎం.రాజయ్య, బీమ్లా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గాయత్రీ సంగీత సన్మండలి వార్షికోత్సవం

పాత గుంటూరు: బృందావన్ గార్డెన్స్ వేంకటేశ్వరస్వామి దేవాలయం అన్నమయ్య కళావేదికగా గాయత్రీ మహిళా సంగీత సన్మండలి 27వ వార్షిక మహోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. సంస్థ ప్రధాన కార్యదర్శి ఎంవై శేషురాణి ఆధ్వర్యంలో జరిగిన సభకు డాక్టర్ పి.విజయ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా గుంటూరు జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ డాక్టర్ భువనగిరి కృష్ణవేణి, జస్టిస్ బులుసు శివశంకరరావు, మునుగంటి వెంకట్రావు, డాక్టర్ బయ్యా శ్రీనివాసరావు, సంగీత సన్మండలి వ్యవస్థాపకులు డాక్టర్ టి.సూర్యకాంతం, ఆలయ అధ్యక్షులు సి.హెచ్. మస్తానయ్య పాల్గొని విదుషి అంబటిపూడి కామాక్షికి స్వర్ణ పతకం బహూకరించి సత్కరించారు. సంస్థ ప్రత్యేక సంచిక ఆవిష్కరణ అనంతరం స్థానిక పురస్కార గ్రహీతలు సంగీతంలో విదుషి వీణ విశారద ఎ.భారతి దేవి, సాహిత్యంలో సుఖవాసి మల్లికార్జునరాయ శాస్త్రి, నృత్యంలో బీరక సురేష్ బాబు, ఆధ్యాత్మికతలో డాక్టర్ దీవి నరసింహ దీక్షిత్, సామాజిక సేవలో మానవతా సేవా సమితి చెన్నం శెట్టి


అంబటిపూడి కామాక్షిని సత్కరించిన అతిథులు, నిర్వాహకులు

రామారావులను పురస్కారాలతో సత్కరించారు. సభానంతరం జరిగిన అంబటిపూడి కామాక్షి చేసిన శాస్త్రీయ సంగీత కచేరీ సంగీతాభిమానులను అలరించింది. వీరికి మృదంగం పై మల్లాది శివానంద యశస్వి, ఘటంపై ఎ.ఎ స్.ఆర్. కౌండిన్య వాయిద్య సహకారాన్ని అందించారు. సంస్థ ఉపాధ్యక్షులు డాక్టర్ రాజరాజేశ్వరి, ఎం.మీనాక్షి, పి.లలిత దేవి, కార్యదర్శి మంగాదేవి, కోశాధికారి ఎం.విజయలక్ష్మి, ఉప కార్యదర్శి ఎం.మాధవీకృష్ణ, డాక్టర్ సుమిత్ర, ఎం.గిరిజ పర్యవేక్షించారు.

బకింగ్ హామ్ కెనాల్‌లో మృతదేహం లభ్యం

తాడేపల్లిరూరల్ : తాడేపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో బకింగ్ హామ్ కెనాల్‌లో ఆదివారం గుర్తుతెలియని మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. కుళ్లిపోయిన స్థితిలో ఉన్న మృతదేహాన్ని వెలికి తీయించి, కేసు నమోదు చేశారు. ఎస్ఐ రమేష్ వివరాల మేరకు.. బకింగ్ హామ్ కెనాల్‌లో కుంచనపల్లి ఆంధ్రరత్న పంపింగ్ స్కీమ్ వద్ద కంపను తగులుకుని మృత దేహం ఉందని సమాచారం రావడంతో ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. మృతదేహంపై బ్లాక్ జీన్స్‌ఫ్యాంట్, బ్లూ కలర్ టీ షర్ట్ ఉన్నాయని, శరీరం కుళ్లిపోవడంతో ఎటువంటి గుర్తులు లభించ లేదని తెలిపారు. ఎవరైనా మృతదేహాన్ని గుర్తిస్తే తాడేపల్లి పోలీసులను సంప్రదించాలని ఎస్ఐ తెలిపారు.

పెదగార్లపాడులో ఉచిత వైద్య శిబిరం

దాచేపల్లి : మండలంలోని పెదగార్లపాడు గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ఆదివారం నిర్వహించారు. కాటూరి మెడికల్ కళాశాల, హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో డాక్టర్లు సాధారణ రోగాలతో పాటు కీళ్లు, నరాలు, స్త్రీలకు సంబంధించి పలు వైద్య సేవలు అందించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కాటూరి మెడికల్ కళాశాల డాక్టర్లు అనూష, అమూల్య, ప్రసాద్, ఆంజనేయులు, జయసుధ, మనీషా, నిర్వాహకులు పాస్టర్ సతీష్‌కుమార్ పాల్గొన్నారు.

అల్లర్లు సృష్టిస్తే చర్యలు తప్పవు

సీఐ బాలకృష్ణ

గురజాల : ఎన్నికల కమీషన్ ఎన్నికల కోడ్‌ను జారీ చేయడంతో మండలంలోని రాజకీయ నాయకులు, ప్రజలు, అల్లరిమూకలు ఎవరైనా సరే అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ బాలకృష్ణ హెచ్చరించారు. ఎన్నికల నగరా మోగినందువలన ప్రజలు ఎక్కడా గుమికూడరాదని, అల్లర్లు సృష్టించరాదని, వ్యక్తిగత దూషణలు చేసుకోరాదన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

నేటి నుంచి న్యాయవాదులు కోర్టులకు హాజరుకావాలి

నగరంపాలెం: ఈనెల 16వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని, జిల్లాలోని అన్ని బార్ అసోసియేషన్ల న్యాయవాదులు ఈనెల 18 నుంచి కోర్టులకు హాజరవ్వాలని ది గుంటూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.వి.కె.సురేష్ ఆదివారం తెలిపారు. ఎన్నికలు ముగిశాక, కొత్త ప్రభుత్వం లాండ్ టైటిలింగ్ చట్టం అమలుపై తన వైఖరిని ప్రకటించేవరకు కోర్టులకు రావాలని తెలిపారు. అప్పటివరకు నిరసన ఉద్యమాన్ని తాత్కలికంగా విరమించాలని తీర్మానించినట్లు పేర్కొన్నారు.

లాడ్జీలపై పోలీసు దాడులు

పట్నంబజార్: లాడ్జిల్లో వ్యభిచారానికి పాల్పడుతున్న మహిళలు, విటులను పోలీసులు అరెస్ట్ చేసి కోర్టుకు హాజరు పరిచారు. కొత్తపేట పోలీసుస్టేషన్ ఎస్‌హెచ్‌ఓ షేక్ అన్వర్ బాషా తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం కొత్తపేట పీఎస్ పరిధిలోని పలు లాడ్జిల్లో తనిఖీలు నిర్వహించారు. ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న వైష్ణవి లాడ్జిలో ఒక మహిళను, రైలు పేటలోని శ్రీలేఖ లాడ్జిలో ఇరువురు మహిళలను, ఇద్దరు విటులను అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు వారిపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరుస్తున్నట్లు ఎస్‌హెచ్‌ఓ తెలిపారు.

దివ్యాంగుడికి ట్రై సైకిల్ అందజేత



నరసరావుపేట రూరల్: రొంపిచర్ల మండలం వడ్లమూడి వారిపాలెం గ్రామానికి చెందిన వికలాంగుడు ఆరేటి సుబ్బయ్యకు గోపిరెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రైసైకిల్ పంపిణీ చేశారు. ఆదివారం తన నివాసంలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ట్రైసైకిల్‌ను ఆరేటి సుబ్బయ్యకు అందజేశారు. కార్యక్రమంలో పల్లపు అంజయ్య, కోటప్పకొండ ట్రస్ట్ బోర్డు సభ్యుడు దివ్వెల రామకృష్ణ పాల్గొన్నారు.

గోపిరెడ్డి నియామకంతో హర్షాతిరేకాలు



రొంపిచర్ల: నరసరావుపేట శాసన సభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డికి తిరిగి వైఎస్సార్ సీపీ తరుపున ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి అవకాశం కల్పించటంతో ఆయన అభిమానుల్లో ఉత్సాహం నెలకొంది. మండలంలోని పలు గ్రామాల నుంచి వైఎస్సార్ సీపీ నాయకులు, యువత ప్రత్యేక వాహనాల్లో నరసరావుపేటకు వచ్చి ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డికి అభినందనలు తెలియజేస్తున్నారు. గోపిరెడ్డి మూడో సారి హ్యాట్రిక్ విజయం సాధించేందుకు అహర్నిశలు శ్రమిస్తామన్నారు. మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్ మోహన్‌రెడ్డి కొనసాగితేనే రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన సాధ్యమవుతుందని యువత ఆశాభావం వ్యక్తం చేశారు.

ఘనంగా కృష్ణవేణి కళాశాల వార్షికోత్సవం


అతిథులను సత్కరిస్తున్న ప్రిన్సిపల్ నాతాని, డైరెక్టర్లు

నరసరావుపేట రూరల్: కృష్ణవేణి డిగ్రీ కళాశాల 19వ వార్షికోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ నాతాని వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన వేడుకల్లో అవెన్‌టెల్ కంపెనీ కార్యదర్శి డి.రాజశేఖరరెడ్డి, కేరిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపల్ ఎం.మల్లేశ్వరిలు అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ యువతరం శక్తి, సామర్థ్యలను సమిష్టి లక్ష్యమైన వికసిత్ భారత్ వైపు మళ్లించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. పట్టభద్రులైన యువత కనీసం ఏదో ఒక వృత్తిలో నైపుణ్యం సాధించాలని సూచించారు. అభివృద్ధి చెందిన భారతదేశాన్ని ఆవిష్కరించడంతో పాటు ఆవిష్కరణ రంగంలో భారత దేశాన్ని అగ్రగామిగా నిలిపేలా భవిష్యత్తులో సాంకేతికతను మరింత అభివృద్ధి చేసుకోవాలన్నారు. గాయనీ మౌనికా యాదవ్ ఆలపించిన సినీ గీతాలు అలరించాయి. విద్యార్థినీ, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు కె.నాసరయ్య, కె.వీరరాఘవులు, టి.సురేఖ, డాక్టర్ డి.మేగేశ్వరరావు, పీడీ ఈదర ఆదిబాబు తదితరులు పాల్గొన్నారు.

నాదెండ్ల మండలంలో కావటి పర్యటన


మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మనోహర్ నాయుడు

నాదెండ్ల: ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ ప్రజలతో మమేకమై వారికి అండగా ఉంటానని చిలకలూరిపేట వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు చెప్పారు. మండలంలోని సంకురాత్రిపాడు, జంగాలపల్లి, చిరుమామిళ్ల, తూబాడు గ్రామాల్లో ఆయన పర్యటించారు. నాయకులతో కలిసి మాట్లాడారు. మనోహర్ మాట్లాడుతూ తాను వాస్తవంగా నివాసం ఉండేది గుంటూరులోనైనా త్వరలోనే చిలకలూరిపేటలో స్థిరనివాసం ఏర్పాటు చేసుకుని స్థానిక ప్రజలకు అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. రానున్న ఎన్నికల్లో మళ్లీ సీఎం జగన్‌ను ముఖ్యమంత్రిని చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.

కార్యక్రమంలో ఎంపీపీ తలతోటి రాణి, జెడ్పీటీసీ సభ్యుడు కాట్రగడ్డ మస్తాన్‌రావు, సంక్రాంతిపాడు సర్పంచ్ జెట్టి నాగమణి, మండల పార్టీ అధ్యక్షుడు మద్దూరి కోటిరెడ్డి, పార్టీ నాయకులు గద్దె కోటయ్య, సింగారెడ్డి కోటిరెడ్డి, కట్టెబోయిన వీరాస్వామి, పత్తి వెంకట్, కె భిక్షాలు, జెట్టి బొల్లయ్య, బత్తుల చినవెంకటేశ్వర్లు, సర్పంచ్ బత్తుల సీతారామిరెడ్డి, తిరుమల రెడ్డి లూర్దురెడ్డి, టీజే రత్తయ్య పాల్గొన్నారు.

సమాజానికి మార్గ నిర్దేశకులు జర్నలిస్టులు

సీపీఐ మండల కార్యదర్శి రంగనాయకులు

రెంటచింతల: సమాజానికి మార్గ నిర్దేశకులు జర్నలిస్టులని, సమాజ అభివృద్ధిలో వారి పాత్ర మరువలేనిదని సీపీఐ మండల కార్యదర్శి కేతావత్ రంగనాయకులు అన్నారు. ఆదివారం స్థానిక ఎర్రబాలెం కాలనీలోని ముస్లిం కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన మండల జర్నలిస్ట్ నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రస్తుతం జర్నలిస్టులు ఎంతో ఒత్తిడితో పాటు ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటున్నారన్నారు. అనేక ప్రాంతాలలో జరుగుతున్న ఘటనలను ప్రజలకు కళ్లకు కట్టినట్లు చూపిస్తూ వారిలో చైతన్యం తీసుకురావడంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమైందన్నారు. పరిపాలనలో నాలుగో స్తంభంగా మీడియా వ్యవహరిస్తుందని గుర్తుచేశారు. జర్నలిస్టుల చేతిలోని కలం ఒక గొప్ప ఆయుధమని పేర్కొన్నారు. అనంతరం మండల ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు పూజల వెంకట్రామయ్య, ప్రధాన కార్యదర్శిగా షేక్ తండా సత్తార్, ఉపాధ్యక్షులుగా కుందురు అంజిరెడ్డి, గౌరవ అధ్యక్షులుగా గొట్టిపాళ్ల కృష్ణమాచార్యులు, కోశాధికారిగా గుండా జనార్ధన్‌రావులతో సీనియర్ పాత్రికేయులు నారాయణం శ్రీనివాసమూర్తి ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు యు.గుర్లింగరాజు, కె.శ్రీరామమూర్తి, షేక్ బాజీ, రహీం, ఎస్.వెంకటేశ్వర్లు, గాలి కోటిరెడ్డి, ఎ.మల్లికార్జునరావు, వెంకటరెడ్డి, పి.సైదారావు, తదితరులు పాల్గొన్నారు.